క్లుప్తంగా

కానిస్టేబుల్‌కు అభినందనలు

పాలకొల్లు సెంట్రల్: విధి నిర్వహణలో ఒత్తిళ్లకు లొంగకుండా తమ విధులను సక్రమంగా నిర్వర్తించే పోలీసులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని ఎస్సై బాదం శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల నైట్ డ్యూటీలో గంజాయి కేసును పట్టుకోవడంలో, నాలుగు నెలలు క్రితం మిస్ అయిన బాలిక కేసును చేధించిన కానిస్టేబుల్ మణికంఠను స్టేషన్ సిబ్బంది సమక్షంలో చిరు సత్కారం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుని కేసులు చేధించడంలో పోలీసులు తమ విధులను బాధ్యతగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శివాజీ, మార్‌లింగం, తదితరులు పాల్గొన్నారు.

జల్‌జీవన్‌మిషన్‌తో తాగునీటి సదుపాయం

పోడూరు: జల్‌జీవన్ మిషన్ పథకంతో గ్రామాల్లో అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందుతుందని పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు అన్నారు. జల్‌జీవన్ మిషన్ నిధులతో గ్రామంలో చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద మంచినీటి చెరువు నుంచి చిన్న మంచినీటి చెరువుకు పైప్‌లైన్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు కృషితో గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ శీలబోయిన జయరామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి పుచ్చకాయల రవి పనులను పర్యవేక్షించారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

నరసాపురం: ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ సూచించారు. గురువారం చైర్‌పర్సన్ పట్టణంలోని 1వవార్డు శ్రీహరిపేట మున్సిపల్ స్కూల్, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. ప్రభుత్వం పేద, మధ్య తరగతి పిల్లల చదువుకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని చైర్‌పర్సన్ అన్నారు. స్కూల్స్‌ను నాడు–నేడు కార్యక్రమంలో అభివృద్ధి చేయడంతో పాటుగా విద్యా ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తుందని చెప్పారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తున్నారని చెప్పారు. చైర్‌పర్సన్ వెంట కౌన్సిలర్లు సోమరాజు దుర్గాభవానీ, సిర్రా కాంతమ్మ ఉన్నారు.

రామాలయంలో లక్ష తులసి పూజ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక బుధవారపు వీధిలో కొలువై ఉన్న శ్రీ సీతారామలక్ష్మణసహిత ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం స్వామివారికి మాఘ శుద్ధ బహుళ ఏకాదశి పర్వదినం సందర్భంగా లక్ష తులసి పూజా కార్యక్రమం నిర్వహించారు. పురిహోళ్ల కృష్ణమాచార్యులు, రంగనాథాచార్యుల యాజ్ఞీకంలో ఈ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. సుమారు పది మంది దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వాసు ఆచార్యులు, వంశీ, బాష్యం, ఆలయ కమిటీ సభ్యులు శ్రికాకొల్లు వెంకన్న, విన్నకోట రంగనాయకులు, ఉప్పరి , బదరీ తదితరులు పాల్గొన్నారు.

మానవ క్రియల్లో దేవుని ఆశీర్వాద బలం అవసరం

పాలకొల్లు అర్బన్: మానవుడు చేసే పనుల్లో దేవుని ఆశీర్వాద బలం అత్యవసరమని బిషప్ ఆఫ్ ఫోర్ట్ వర్త్ డయోసిస్ మైఖేల్ ఫోర్స్ ఓల్సన్ (అమెరికా) అన్నారు. పాలకొల్లు రూరల్ యాళ్లవానిగరువులో రోమన్ కేథలిక్ చర్చి సందర్శనకు గురువారం విచ్చేసిన అమెరికా దేశంలోని టెక్సాస్ రాష్ట్రానికి చెందిన బిషప్ మైఖేల్ ఫోర్స్ ఓల్సన్‌కు చర్చి ఫాదర్, సెయింట్ మేరీ స్కూల్ మత కన్యలు, ఏడు గ్రామాల సంఘ పెద్దలు, ఉపదేశికులు, పలోటి యూత్ ఘన స్వాగతం పలికిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భారతదేశంలోని ఆంధ్రరాష్ట్రంలోని చాలా ప్రాంతాలను సందర్శించానని, అయితే యాళ్లవానిగరువుకి రావడం తన సొంత ఇంటికి వచ్చినట్లు అనుభూతి చెందానన్నారు. ఆర్‌సీఎం ఫాదర్ యాదల కిషోర్ బాబు, ఆర్‌సీఎం రీజనల్ కోఆర్డినేటర్ ఫాదర్ బొయ్యా బాలాజీ, బిషప్ వ్యక్తిగత కార్యదర్శి థామస్, సెయింట్ మేరీ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ లిబియా పాల్గొన్నారు.

పశువుల వైద్యానికి ప్రాధాన్యం

యలమంచిలి: రాష్ట్ర ప్రభుత్వం పశువుల వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పాలకొల్లు పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మేడా రామశేకర్ చెప్పారు. డాక్టర్ వైఎస్సార్ సంచార పశు వైద్య వాహనంలో గురువారం ఆయన కట్టుపాలెం వెళ్లి పశువులకు వైద్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు అనారోగ్యానికి గురైనపుడు పాడి రైతులు ఆందోళనగా పశువును పశు వైద్యశాల వద్దకు తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే సంచార పశు వైద్య వాహనాలను ఏర్పాటు చేసిందన్నారు. పాడి రైతులు పశువులకు తక్షణ వైద్య సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1962కు కాల్ చేస్తే వాహనంలో డాక్టర్ వచ్చి వైద్యం అందిస్తారన్నారు. పాడి రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాబోయే రోజుల్లో గృహసారథులదే ప్రధాన పాత్ర

ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు


కాళీపట్నంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: రాబోయే రోజుల్లో గృహసారథులే ప్రధాన పాత్ర పోషించాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. గురువారం మండలంలోని కాళీపట్నం తూర్పు, పడమర, కొత్తోట, కోమటితిప్ప, పాతపాడు, జగన్నాథపురం గ్రామాలకు సంబంధించి కాళీపట్నం తూర్పులో ఏర్పాటు చేసిన సచివాలయాల పరిధిలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న, చేయబోయే సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి అందించాల్సిన బాధ్యత వలంటీర్ల పైనే ఉందన్నారు. మీ పరిధిలో ఏమైనా సమస్యలుంటే సచివాలయ కన్వీనర్లు గృహసారథుల దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని గృహసారథులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలతో పాటు గత మూడేళ్లలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలకు వివరించాలన్నారు. నరసాపురం నియోజకవర్గంలో చేపట్టిన, పూర్తి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. నరసాపురం నియోజకవర్గంలో సుమారు 65 వేల కుటుంబాలకు సరాసరిని రూ.2 లక్షలు లబ్ధి చేకూర్చామన్నారు. పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా అందిస్తున్న పథకాలను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో రూ.3200 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించామన్నారు. కాళీపట్నం రెవెన్యూ గ్రామాలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న జమీందారి భూముల సమస్యను కూడా త్వరలో పరిష్కరించేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాబ్జి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పడవల సత్యనారాయణ,కవురు సావిత్రి, కొప్పాడ లక్ష్మీ తులసి,వైస్ ఎంపీపీలు కవురు సీతా మహలక్ష్మి, కైలా సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు తణుకుల శ్రీవెంకట దుర్గ, మల్లాడి శాంతి రత్నం,లింగం ఏసుబాబు, మంతెన పాండు,పార్టీ నాయకులు కర్రి ఏసుబాబు, కొల్లాబత్తుల రవికుమార్, కొల్లాటి రామారావు,చల్లా రమేష్,రేవు రాంబాబు, కవురు పెద్దిరాజు, తణుకుల వెంకన్న, కవురు సుబ్రమణ్యం, మోటుపల్లి రాంభాస్కరరావు, పాలా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ కీలక దశ


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్‌స్పెక్టర్ కోరుకొండ చంద్రశేఖర్‌బాబు

నరసాపురం: విద్యా జీవితంలో విద్యార్థులకు ఇంటర్మీడియట్ కీలక దశ అని ఉమ్మడి పశ్చిమ జిల్లాల ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్‌స్పెక్టర్ కోరుకొండ చంద్రశేఖర్‌బాబు అన్నారు. పట్టణంలోని శ్రీ సూర్యా జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన సీనియర్ ఇంటర్ విద్యార్థుల ఫేర్‌వెల్ డే వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇంటర్ తరువాత ఏఏ కోర్సుల్లో చేరాలనే విషయంలో జాగ్రత్తగా అడుగుల వేయాలన్నారు. ఈ సందర్భంగా జేఈఈ, ఈఏపీసెట్‌లలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైఎస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ, సూర్యా కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు ప్రజలే కొండంత అండ

మాజీ మంత్రి రంగనాథరాజు


పెనుగొండలో లబ్ధిదారులకు సంక్షేమాన్ని వివరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: మూడేళ్లలో ఇచ్చిన ప్రతీ మాటను నిలుపుకుంటూ సంక్షేమంతో పేదలకు బాసటగా నిలిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు కొండంత అండగా నిలుస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుగొండ రాజుగూడెం, చెరుకువాడ యర్రానారాయణ స్వామి కాలనీల్లో గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహించి వారికి అందిన సంక్షేమాన్ని వివరించి సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. రాజుగూడెంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగిస్తామని భరోసా ఇచ్చారు. సంక్షేమాన్ని పారదర్శకంగా అందించడానికి వలంటీరు వ్యవస్థను ప్రారంభించి, గడప ముంగిటకే సంక్షేమ లబ్ధిని అందించారన్నారు. మరింతగా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను ఒక్క వలంటీర్కు ఇద్దరు గృహ సారథులను నియమించి సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయనున్నారన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారి దృష్టికి తీసుకు వెళితే సమస్యలు పరిష్కరించి సంక్షేమాన్ని అందిస్తారన్నారు. ఇలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదన్నారు. పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేయాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రజల ముంగిటకే సంక్షేమ పాలన వచ్చిందన్నారు. మరింతగా సేవ చేయడానికి ప్రజలు సీఎం జగన్‌కు బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి మల్లి,వైస్ ఎంపీపీ తోలేటి శ్రీను, ఉప సర్పంచ్ ఆకి శెట్టి వరలక్ష్మీ చంటి, ఎంపీటీసీ సభ్యులు తాడి సుబ్బిరెడ్డి, చిన్నం ఏడుకొండలు, షేక్ రిజ్వానా, పార్టీ కన్వీనర్లు నలిమిల్లి వేణు ప్రతాపరెడ్డి, బాలం సత్తిరాజు, పార్టీ నాయకులు గాజుల బులిపుల్లారావు,పులిదిండి వెంకటేశ్వరరావు, తానేటి చిట్టిబాబు, తానేటి రాంబాబు, చెవ్వేటి రాజు, పలివెల శ్రీను, గుడాల దుర్గారావు, సుంకర నాగబాబు, సామ్యూల్, నౌడు దుర్గారావు, ఆదిరెడ్డి సన్యాసిరావు, నేలపూడి లక్ష్మణరావు, కుసుమే నాగేశ్వరరావు, కుడిపూడి సుబ్రహ్మణ్యం, కె.పెద్ద, బోణం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు ప్రారంభం


లక్ష్మణేశ్వరం శివాలయంలో కల్యాణ వేడుకను నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మండలంలోని లక్ష్మణేశ్వరంలో శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముదునూరి సాయిరాజు, దుర్గాదేవి దంపతులతో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యం, త్రిశూలపూజ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ తదితర పూజలను బ్రహ్మశ్రీ మంచిలి దుర్గాప్రసాద్‌శర్మ, అర్చకస్వామి యలమంచిలి ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాత్రి భజనా కార్యక్రమం, తదుపరి భక్తి పాటలతో కూడిన మ్యూజికల్ నైట్ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 18వ తేదీ శనివారం మహాశివరాత్రి రోజున వేకువజాము నుంచి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, సుమారు లక్షమంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని ఆలయ చైర్మన్ కంకటాల పెద్దిరాజు, ఈఓ చాగంటి సురేష్‌కుమార్‌లు తెలిపారు. లక్ష్మణేశ్వరం దుర్గాలక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం 9గంటలకు నంది వాహనంపై స్వామివారికి గ్రామోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.

సిద్ధాంతంలో..

పెనుగొండ: మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా సిద్ధాంతంలో నందీశ్వర స్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. గురువారం రాత్రి పార్వతీ సమేత నందీశ్వర స్వామి ఆలయంలో ఆలయం అర్చకులు కాల్దారి సుబ్రహ్మణ్యం(సుబ్బయ్య), దొంతికుర్తి సత్యనారాయణల మంత్రోచ్చారణతో నరాల శ్రీనివాస్, శశిమౌనిక దంపతులు కల్యాణాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామి వార్లకు అభిషేకాలు, అర్చనలు, ధ్వజారోహణ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ కె.జానకి రామరాజు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోళ్ల సూర్యనారాయణ(బుజ్జి) పాల్గొన్నారు

నగరేశ్వరునికి గ్రామోత్సవం

శివరాత్రి మహోత్సవాలు సందర్భంగా పెనుగొండలో నగరేశ్వర మహిషాసురమర్ధనీ అమ్మవారి గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. గురువారం ఉదయం నగరేశ్వర మహిషాసుర మర్ధనీ వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నగరేశ్వరస్వామికి అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం నగరేశ్వర స్వామిని, మహిషాసుమర్ధనీ అమ్మవారిని నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ఈవో జీఎస్ఎస్ శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘనంగా శివయ్య కల్యాణం

మొగల్తూరు: శివరాత్రిని పురస్కరించుకుని గురువారం కాళీపట్నం పడమర గ్రామంలో ఉన్న భద్రకాళీ సమేత కాళీశ్వర స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్, వైఎస్సార్ సీపీ నాయకుడు దొంగ నాగముని, దుర్గ దంపతులు స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

విపత్తుల నివారణపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది

మొగల్తూరు: ప్రకృతి విపత్తుల సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై గురువారం ఎన్‌డీఆర్‌ఎఫ్ (జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం) సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొగల్తూరు మండలంలోని కేపీ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివరించారు. ప్రకృతి విపత్తు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పరికరాల వినియోగంపై డెమో ద్వారా వివరించారు. తహసీల్దార్ జి.అనితకుమారి, డీటీ నరేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన


పెదమామిడిపల్లి సచివాలయంలో మాట్లాడుతున్న సర్పంచ్ యాండ్ర లక్ష్మీకుమారి

పెనుగొండ: బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, ఎవరైన ప్రోత్సహించినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని పెనుగొండ తహసీల్దారు ఎస్ గురుమూర్తి రెడ్డి హెచ్చరించారు. గురువారం పెనుగొండ త్యాగరాజ గాన సభలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ.లక్ష జరిమానా , జైలు శిక్ష ఉంటుందన్నారు. ఎంపీడీవో డీబీఆర్ కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామాల్లో బాలికలను గుర్తించి వారి తల్లిదండ్రులకు చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ, ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం విజయకుమారి, ఎస్సై ఎస్ఎన్‌వీవీ రమేష్, ఆర్‌ఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పెదమామిడిపల్లిలో..

పాలకొల్లు అర్బన్: బాల్య వివాహాలను ప్రతీ ఒక్కరూ వ్యతిరేకించాలని సర్పంచ్ యాండ్ర లక్ష్మీకుమారి అన్నారు. పాలకొల్లు మండలం పెదమామిడిపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం బాల్య వివాహాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో సర్పంచ్ లక్ష్మీకుమారి మాట్లాడారు. ఆడపిల్లలకు 18 ఏళ్ల వయస్సు నిండకుండా వివాహం చేయడం వలన అనేక అనారోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాండ్ర గోపి, పంచాయతీ కార్యదర్శి ఓదూరి సూర్యప్రకాశరావు (రాజా), సచివాలయ కార్యదర్శి చావా హిమబిందు, వార్డు సభ్యురాలు బండి నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఆగర్తిపాలెంలో....

ఆగర్తిపాలెం లూథర్ హైస్కూల్‌లో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐసీడీఎస్, పోడూరు ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో హెచ్ఎం యండాపు రాజన్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కె.బులిరాజు, తోట మాధవి, వీఆర్వో పాలంకి సావిత్రి, ఏఎన్ఎం వి.లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

పెనుమదంలో..

పోడూరు: బాల్యవివాహాలు చట్టరీత్యా నేర మనీ, బాల్యవివాహాలను ప్రోత్సహించేవారికి చట్టపరంగా శిక్ష పడుతుందని పెనుమదం పంచాయతీ కార్యదర్శి ఎస్.హనుమంతరావు హెచ్చరించారు. పెనుమదం జెడ్పీహైస్కూలులో గురువారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ 18ఏళ్ల లోపు వివాహాలు చేసుకోవడం వల్ల బాలికల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు.కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ సీహెచ్.ఇందిర, హెచ్ఎం సీహెచ్‌వి సురేష్‌బాబు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లీడర్ పీతల రాజమణి, మహిళా పోలీస్ పి.భవాని, వీఆర్‌ఓలు ఏసుబాబు, మెహర్‌బాబా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.విజయలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును సత్కరిస్తున్న దృశ్యం

పెనుగొండ: కొడమంచిలిలో ఆర్యవైశ్యులు, ముస్లింల సమస్యలు పరిష్కరించి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలో కొడమంచిలికి చెందిన ఆర్యవైశ్యులు, ముస్లింలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల కల్యాణ మండప నిర్మాణానికి అదనంగా మరో రూ.10లక్షలు మంజూరు చేశారు. దీంతో పాటు ముస్లిం మైనార్టీ ఖబర్ స్థలం, చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ముస్లిం మైనారిటీ శాఖకు సిఫారుసు లేఖను ముస్లింలకు అందించారు. కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, దేవస్థానం చైర్మన్ బాలనాగు నరేష్, బాలనాగు శ్రీనివాస్, కాజా రాజా, బాలనాగు మురళీ, బాలనాగు కోటేశ్వరరావు, బాలనాగు వంశీ, ముస్లీం మైనారిటీ కమిటీ సభ్యులు షేక్ మహబూబ్ సుభాన్ వల్లీ, షేక్ ఖాదర్ వల్లీ, షేక్ అహ్మద్, వల్లీ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యం


మేడపాడు జగనన్న కాలనీలో వేసిన రోడ్డును పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ పిచ్చియ్య

యలమంచిలి: జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిచ్చియ్య చెప్పారు. మండలంలోని మేడపాడు, కలగంపూడి, చించినాడ, గంగడుపాలెం గ్రామాలలోని జగనన్న కాలనీల్లో కొత్తగా వేసిన రోడ్లను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో నూరు శాతం రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు వివరించారు. యలమంచిలి మండలంలో ఓటీఎస్ నిధులు మేడపాడులో రూ.4.89 లక్షలు, కలగంపూడిలో రూ.18.30 లక్షలు, చించినాడలో రూ.4.98 లక్షలు, గంగడుపాలెంలో రూ.4.90 లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నట్లు వివరించారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ డీఈ రామాయణం త్రిమూర్తులు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ మత్తే బాబ్జి ఉన్నారు.

4న అర్బన్ బ్యాంకు మహాజన సభ

నరసాపురం: నరసాపురం కో–ఆపరేటివ్ అర్బన్ సొసైటీ(అర్బన్) బ్యాంకు మహాజనసభ మార్చి 4వతేదీ ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్టు బ్యాంకు చైర్మన్ ద్వారా హేమకుమార్, కార్యదర్శి పెద్దింటి కేశవాచార్యులు గురువారం విలేకరులకు చెప్పారు. 2023–24 బడ్జెట్ ఆమోదం, కొత్త సభ్యుల చేరిక, పాత జమా ఖర్చుల ఆమోదం తదితర అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు.

మెరిట్ విద్యార్థులకు బహుమతులు

పాలకొల్లు అర్బన్: మెరిట్ విద్యార్థులకు ఎల్ఐసీ ఆఫ్ ఇండియా, పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో స్టుడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందజేసినట్లు లంకలకోడేరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం పిఎస్‌జే ప్రసాద్ గురువారం విలేకరులకు ఓ ప్రకటనలో తెలిపారు. ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ ఎస్ రఘుకుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ జి త్రిమూర్తులు, ఎల్ఐసీ ఏజంట్ ఆరేపల్లి సింహాద్రి 2021–22లో ప్రతిభావంతులైన గూడూరి సింధు, వరదా లహరి సాయి దానేశ్వరి, కత్తిముక్కల గీతిక, అందే జయశ్రీ లక్ష్మి, మాదు నాగలక్ష్మి దేవికలకు ప్రశంసాపత్రం అందజేశారు.

దిగమర్రులో

దిగమర్రు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతీ తరగతిలో 60శాతం మార్కులు పైగా సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఎల్ఐసీ స్టుడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందజేసినట్లు హెచ్ఎం షేక్ పీర్ సాహెబ్ తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ రఘుకుమార్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాసరావు, ఎల్ఐసీ అడ్వయిజర్ గుడాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రామారావు మృతికి సంతాపం

యలమంచిలి: నడక ద్వారా జీవిత కాలాన్ని ఆరోగ్యంగా పెంచుకోవచ్చని నిరూపించిన వారిలో ముద్దల వెంకట రామారావు ఒకరని వాకర్స్ క్లబ్ జిల్లా డిప్యూటీ గవర్నర్ గంటా నరసింహమూర్తి అన్నారు. మేడపాడు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ముద్దల వెంకట రామారావు (84) ఇటీవల మరణించారు. ఆయన దశ దిన కర్మ సందర్భంగా గురువారం మేడపాడు గ్రామంలో ఆయన చిత్ర పటానికి వాకర్స్ క్లబ్ సభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దేగల సూర్యప్రభ, కొప్పర్తి మురళీకృష్ణ, శిరిగినీడి రంగారావు, రేకపల్లి కృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పోడూరు: పోడూరు, కొమ్ముచిక్కాల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ల లో 33కేవీ విద్యుత్ ఫీడర్ లైన్ల మరమ్మతులు, చెట్ల తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎలక్ట్రికల్ ఏఈ బి.సురేష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. పోడూరు, మినిమించిలిపాడు, పండితవిల్లూరు, తూర్పుపాలెం, కవిటం, జగన్నాథపురం, వేడంగి, వేడంగిపాలెం, జిన్నూరు, మట్టపర్రు, జిన్నూరుపాలెం, పి.పోలవరం, పాలకొల్లు మండలంలోని వాలమర్రు, కాపవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు లేగ దూడల ప్రదర్శన

యలమంచిలి: యలమంచిలి సెంటర్లోని తమ్మినీడి నరసింహారావు లేఅవుట్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ దొమ్మేటి మాధురి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనకు పాడి రైతులు తమ ఏడాది లోపు దూడలను తోలుకుని వస్తే పశు వైద్య అధికారులు వాటిని పరిశీలించి వాటికి ఏ విధమైన ఆహారం ఇవ్వాలి, ఎటువంటి వైద్యం అవసరమో చెప్తారని వివరించారు. పాడి రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మాధురి కోరారు.

ముగిసిన వర్క్‌షాప్

నరసాపురం: పట్టణంలోని వైఎన్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ మార్కెట్ సంస్థ ఆర్థిక నిర్వహణపై అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్ షాప్ గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంబీఏ విద్యార్థులకు ఆర్థిక క్రమశిక్షణ, పెట్టుబడులు సురక్షితంగా ఏఏ రంగాల్లో పెట్టాలనేదానిపై నిర్వహించిన సదస్సు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఎంబీఏ విద్యార్థులు చదువుకుంటున్నప్పుడే ఉపాధి అవకాశాల కోసం అన్వేషించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంబీఏ హెడ్ ఆర్.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు వైఎస్ లక్ష్మణరావు మృతి



పాలకొల్లు సెంట్రల్: పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ యర్రంశెట్టి సంజీవ లక్ష్మణరావు (75) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మణరావును వైద్యం నిమిత్తం హైదరాబాద్‌లో చికిత్స చేయించగా బుధవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈయనకు భార్య, కుమారుడు ఉన్నారు. గురువారం పట్టణంలో అంత్యక్రియలు చేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

దాట్ల మాధురి D/O శ్రీనివాసరాజు, డోర్.నెం.1-174/1 వెంప, భీమవరం మం॥ ప.గో॥జిల్లా అను నేను తెలియజేయునది ఏమనగా నా యొక్క పాస్‌పోర్ట్ నెం.J7364878 నెంబరు గల పాస్ పోర్ట్ రెన్యువల్ కొరకు ది.08-02-2023న మా ఇంటి వద్ద నుండి మొగల్తూరు వెళ్తుచుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ మొగల్తూరు మెయిన్ రోడ్డు సమీపంలో మార్గమధ్యలో పడిపోయినది. దొరికిన వారు దయచేసి పై అడ్రస్ కు పంపవలెను.

ఇట్లు: దాట్ల మాధురి

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు వాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ పెనుపులేటి వెంకటరత్నం తండ్రి అన్నిరాజు మార్టుగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా, ఈ ప్రకటన వెలువడిన వారంరోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. భీమవరం సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం.1252/1979 ఆర్.యస్.నం.222/2 బేతపూడి, భీమవరం మండలంకు చెందిన 3సెంట్లు స్థలమునకు హద్దులు ఐటం నెం.1 తూర్పు: రెండవ ప్రతి, పడమర : కుటిల్ల సువర్ణ స్థలం, ఉత్తరం : బేతంపూడి తదితరుల స్థలాలు, దక్షిణం : బేతపూడి మహంకాళి స్థలం. ఐటం నం.2 తూర్పు: ఉమ్మడి దారి, పడమర: ఒకటవ ప్రతి, ఉత్తరం: బేతంపూడి మహంకాళి స్థలం, దక్షిణం: బేతపూడి మల్లేశ్వరరావు తదితరుల స్థలాలు.

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్., అడ్వకేట్, పాలకొల్లు, సెల్: 94904 33732

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పాలకొల్లు వారు వాకిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని శ్రీ కమాజా నాగ వెంకట ప్రసాద్ తండ్రి గోపాలకృష్ణ మార్టుగేజ్ చేయడానికి అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. గునుపూడి సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం.1021/2019 ఆర్.యస్.నం.224/12 గునుపూడి, భీమవరంకు చెందిన 123-86 చ.గ.స్థలమునకు హద్దులు తూర్పు: దొంగ విష్ణు స్థలం, పడమర : మసిముక్కల నాగేంద్రబాబు ఇల్లు, ఉత్తరం : దొంగ విష్ణుస్థలం, దక్షిణం : రోడ్డు, కె.సోమేశ్వరరావు స్థలం.

పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్., అడ్వకేట్, పాలకొల్లు, సెల్: 94904 33732

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
9010223729 (ఆచంట)
9010201609 (నరసాపురం)
9505507552 (పాలకొల్లు)
Office mail : tpgadvt@gmail.com